ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది. 25.05.2026 సమయం : 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ రోజు 66 మంది ప్రముఖులకు పద్మ పురస్కారాలు ప్రదానం చేశారు.
2. ఎబోలా వైరస్ వ్యాప్తి జరగకుండా తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్త చర్యలను కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా ఈరోజు న్యూఢిల్లీ లో సమీక్షించారు.
3. వినోద, ఆతిధ్య పరిశ్రమలలో బాల కార్మికుల దోపిడీకి సంబంధించిన ప్రజా హిత పిటిషన్ పై సుప్రీం కోర్టు ఈ రోజు ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.
4. ఐపిఎల్ 2026 లో ప్లే ఆఫ్ మ్యాచ్ లకు రంగం సిద్ధమైంది.

**EVE-PREZ---PADMA-AWARDS**

రాష్ట్రపతి భవన్ లో ఈ ఏడాది మొదటి పౌర పురస్కారాల ప్రదానోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు 2026 సంవత్సరానికి గాను 66 మంది ప్రముఖులకు పద్మ అవార్డులను అందజేశారు. వీరిలో ఇద్దరికి పద్మ విభూషణ్, ఆరుగురికి పద్మ భూషణ్ 58 మంది ప్రముఖులకు పద్మశ్రీ పురస్కారాలను బహూకరించారు. ప్రముఖ సినీ నటుడు ధర్మేంద్ర సింగ్ డియోల్ కళారంగంలో చేసిన కృషికి గాను మరణానంతరం పద్మ విభూషణ్‌తో సత్కరించబడ్డారు. ఈ నటుడి భార్య, లోక్‌సభ ఎంపీ హేమమాలిని ఈ అవార్డును అందుకున్నారు. ప్రముఖ భారతీయ వాయులీన విద్వాంసురాలు డాక్టర్ ఎన్. రాజం కూడా పద్మ విభూషణ్ పురస్కారాన్ని అందుకున్నారు. పద్మ భూషణ్ విభాగంలో, ఉత్తరాఖండ్ మాజీ ముఖ్యమంత్రి, మహారాష్ట్ర గవర్నర్ భగత్ సింగ్ కోష్యారీ ప్రజా వ్యవహారాల రంగంలో చేసిన సేవలకు గాను పద్మ భూషణ్ అవార్డును అందుకున్నారు. కళారంగంలో శతావధాని డాక్టర్ ఆర్. గణేష్, వర్తక పరిశ్రమల

రంగానికి చేసిన కృషికి గాను పారిశ్రామికవేత్త ఉదయ్ సురేష్ కుమార్ కోటక్ పద్మ భూషణ్‌ను అందుకోగా, వైద్య రంగంలో చేసిన విశేష కృషికి గుర్తింపుగా డాక్టర్ కల్లిపట్టి రామసామి పళనిస్వామి ఈ అవార్డును అందుకున్నారు. పద్మశ్రీ పురస్కారంతో సత్కరించబడిన ప్రముఖులలో క్రీడారంగంలో చేసిన కృషికి గాను భారత మహిళల క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, కళారంగంలో చేసిన కృషికి గాను తగా రామ్ భీల్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, గజేంద్ర సింగ్ షెకావత్, హెచ్. డి. కుమారస్వామి తదితరులు కూడా పాల్గొన్నారు. 2026 సంవత్సరానికి గాను ఐదు పద్మ విభూషణ్, 13 పద్మ భూషణ్, 113 పద్మశ్రీ అవార్డులతో కలిపి మొత్తం 131 పద్మ అవార్డుల ప్రదానానికి రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. మిగిలిన పద్మ అవార్డు గ్రహీతలకు తదుపరి జరిగే రెండవ విడత కార్యక్రమంలో అవార్డులను అందజేస్తారు.

**NSD**

**INTER-MINISTERIAL BRIEFING**

ఇతర దేశాలలో జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో దేశీయంగా పెట్రోలియం ఉత్పత్తుల సరఫరా సజావుగా సాగేలా ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. పశ్చిమ ఆసియాలో ఇటీవలి పరిణామాలపై ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన అంతర-మంత్రిత్వ శాఖల విలేకరుల సమావేశంలో పెట్రోలియం సహజ వాయువు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ మాట్లాడుతూ... దేశంలో LPG రిఫైనరీ ఉత్పత్తిని రోజుకు 50 వేల టన్నులకు పెంచినట్లు తెలిపారు. మార్చి నెల నుండి ఇప్పటి వరకు 8 లక్షలకు పైగా PNG కనెక్షన్లకు గ్యాస్ సరఫరాను ప్రారంభించామని, మరో రెండు లక్షల ఎనభై ఏడు వేల కనెక్షన్ల కోసం అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించామని సుజాత శర్మ వివరించారు.

**బైట్ ... సుజాత శర్మ**

ఎరువుల శాఖ అదనపు కార్యదర్శి అపర్ణ శర్మ మాట్లాడుతూ... దేశంలో ఎరువుల మొత్తం నిల్వల పరిస్థితి ప్రస్తుతం ఆశాజనకంగా ఉందని పేర్కొన్నారు.

**NSD**

**JAIPUR-MARCO RUBIO:**

అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో తన భార్య జానెట్ డి. రూబియోతో కలిసి ఈరోజు జైపూర్ చేరుకున్నారు. సంగనేర్ విమానాశ్రయం నుండి ఈ దంపతులు నేరుగా ఆమేర్ కోట సందర్శనకు వెళ్లారు. కోట లోపలి జలేబ్ చౌక్ వద్ద వారికి సాంప్రదాయ రాజస్థానీ పద్ధతిలో ఘన స్వాగతం లభించింది. వారి గౌరవార్థం జానపద కళాకారులు ఘూమర్, కల్బెలియా, కచ్చి ఘోడి నృత్యాలను ప్రదర్శించారు. ఈ పర్యటనలో భాగంగా అధికారులు వారికి శీష్ మహల్, గణేష్ పోల్, దివాన్-ఇ-ఆమ్, దివాన్-ఇ-ఖాస్, సుఖ్ నివాస్, మావోటా సరస్సు గురించి వివరించారు. అమెరికా విదేశాంగ మంత్రి ఆమేర్ కోటలో దాదాపు అరగంట సేపు గడిపారు. ఆయన ఈ రాత్రి జైపూర్‌లోనే బస చేసి, రేపు ఉదయం ఢిల్లీకి తిరిగి ప్రయాణం కానున్నారు.

**NSD**

**AYUSH-ICMR CONNECTS:**

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ICMR) ఈరోజు న్యూఢిల్లీలో "మెడికల్ ఇన్నోవేషన్స్ పేటెంట్ మిత్ర: ఇన్నోవేటర్స్-టు-ఇండస్ట్రీ కనెక్ట్" కార్యక్రమాన్ని నిర్వహించింది. ICMR మెడికల్ ఇన్నోవేషన్ పేటెంట్ మిత్ర చొరవ కింద బయోమెడికల్ ఆవిష్కరణల ప్రదర్శన, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ కోసం దేశంలోనే మొట్టమొదటి క్రమబద్ధమైన వేదికలలో ఒకదాని స్థాపనకు ఈ కార్యక్రమం నాంది పలికింది. కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి ప్రతాప్ రా వు జాదవ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. భారతీయ విజ్ఞాన శాస్త్రాన్ని పరిశ్రమలతో అనుసంధానించడంలో ఈ చొరవ ఒక నిర్ణయాత్మక అడుగు అని, మన ప్రయోగశాలల్లో అభివృద్ధి చేసిన ఆవిష్కరణలు ప్రజారోగ్యాన్ని బలోపేతం చేసేలా వికసిత్ భారత్‌ను ముందుకు తీసుకెళ్లేలా సాంకేతికతలుగా మారేలా ఇది నిర్ధారిస్తుందని అన్నారు. ICMR వంటి సంస్థలు బలమైన పరిశ్రమల భాగస్వామ్యాల శక్తితో భారతదేశం ఆరోగ్య సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించే స్థాయి నుండి సరసమైన, వినూత్నమైన ఆరోగ్య సంరక్షణ పరిష్కారాలను అందించే ప్రపంచ వనరుగా మారుతోందని మంత్రి చెప్పారు.

**NSD**

**NADDA – EBOLA:**

ఎబోలా వైరస్ వ్యాధి నివారణకు సంబంధించిన సంసిద్ధత నిఘా చర్యలను కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా ఈరోజు న్యూఢిల్లీలో సమీక్షించారు. మంత్రిత్వ శాఖకు చెందిన ఉన్నతాధికారులతో జరిగిన ఈ సమావేశంలో, విమానాశ్రయాలు, ఓడరేవులు, భూ సరిహద్దుల గుండా వచ్చే అన్ని ప్రవేశ మార్గాల వద్ద ఎబోలా స్క్రీనింగ్ ఏర్పాట్లను సిద్ధం చేయాలని నడ్డా ఆదేశించారు. అధికారులు పూర్తి అప్రమత్తంగా పటిష్టంగా ఉండాలని ఆయన కోరారు. ట్రాకింగ్, టెస్టింగ్, పర్యవేక్షణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను నిరంతరం సంసిద్ధ స్థితిలో ఉంచాలని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్, నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ లను మంత్రి ఆదేశించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎబోలా వ్యాప్తిని అంతర్జాతీయ ఆందోళన కలిగించే ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిగా ప్రకటించింది. దేశంలో ఇప్పటి వరకు ఎలాంటి ఎబోలా కేసులు నమోదు కాలేదని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. అయితే, ముందస్తు జాగ్రత్త చర్యగా అన్ని రకాల సంసిద్ధత చర్యలను బలోపేతం చేస్తున్నారు.

**NSD**

**MINES- REVIEW:**

గనుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి పీయూష్ గోయల్ ఈరోజు సీనియర్ అధికారులు 'కేటగిరీ-ఎ' ఖనిజ నిక్షేపాలు కలిగిన రాష్ట్రాలతో నిర్వహించిన నెలవారీ సమీక్షా సమావేశంలో దేశవ్యాప్తంగా ఖనిజ బ్లాకుల వేలం, వాటి నిర్వహణ పురోగతిని సమీక్షించారు. మైనింగ్ రంగంలో సంస్కరణలను వేగవంతం చేయడం, దేశీయ ఖనిజ ఉత్పత్తిని పెంచడం, వేలం వేసిన ఖనిజ బ్లాకులను సకాలంలో వినియోగంలోకి తీసుకురావడంపై ఈ సమావేశంలో ప్రధానంగా దృష్టి సారించారు. 2015లో వేలం విధానాన్ని ప్రవేశపెట్టినప్పటి నుండి, 2015-16 నుండి 2020-21 ఆర్థిక సంవత్సరాల కాలంలో మొత్తం 108 ఖనిజ బ్లాకులను విజయవంతంగా వేలం వేశారు.

**NSD**

**SC--CHILD-EMPLOYMENT**

వినోద, ఆతిథ్య రంగాలకు అనుబంధంగా ఉన్న సంస్థలలో బాల కార్మిక వ్యవస్థను మరింత కఠినంగా నిషేధించాలని కోరుతూ దాఖలైన ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యం ( PIL)పై సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ప్రధాన న్యాయమూర్తి సూర్య కాంత్, న్యాయమూర్తి జాయ్‌మల్య బాగ్చీ న్యాయమూర్తి విపుల్ ఎమ్. పంచోలిలతో కూడిన ధర్మాసనం 'జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్' అనే బాలల హక్కుల కూటమి సమర్పించిన నివేదికలను, వాదనలను పరిగణనలోకి తీసుకుంది.

**NSD**

HC-ALKA-LAMBA

2024లో జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసన ప్రదర్శన సందర్భంగా పోలీసులపై దాడికి సంబంధించిన కేసులో కాంగ్రెస్ నాయకురాలు అల్కా లాంబాను ఢిల్లీ కోర్టు ఈరోజు దోషిగా నిర్ధారించింది. అడిషనల్ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ అశ్విని పన్వార్, అల్కా లాంబాను దోషిగా ప్రకటిస్తూ, ఆమె శిక్షకు సంబంధించిన వాదనలను వినడానికి జూన్ 5వ తేదీని ఖరారు చేశారు. 2024 జూలై 29న జంతర్ మంతర్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న సమయంలో అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలైన అల్కా లాంబా, పోలీసులను అడ్డుకున్నారని, ప్రజా రహదారిని దిగ్బంధించారని ప్రాసిక్యూషన్ ఆరోపించింది.

**NSD**

**TN-MLAs-RESIGN**

తమిళనాడులో ప్రతిపక్ష పార్టీ అయిన అన్నాడీఎంకే ( AIADMK) అంతర్గత రాజకీయ పరిణామాలు ఈరోజు ఊహించని మలుపు తిరిగాయి. సీనియర్ నాయకుడు ఎస్.పి. వేలుమణి నేతృత్వంలోని అసమ్మతి వర్గానికి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు తమ అసెంబ్లీ సభ్యత్వాలకు రాజీనామా చేసి, అధికార తమిళగ వెట్రి కజగం పార్టీలో చేరారు.

**NSD**

**IPL- PLAYOFF:**

నాలుగు అర్హత సాధించిన జట్లతో ఐపీఎల్( IPL) 2026 ప్లేఆఫ్స్ లైనప్ ఇప్పుడు పూర్తిగా ఖరారైంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్ జట్లు ఇప్పటికే తమ ప్లేఆఫ్స్ స్థానాలను ఖాయం చేసుకోగా, నాల్గవ చివరి స్థానం కోసం రేసు చివరి నిమిషం వరకు ఉత్కంఠభరితంగా సాగింది. నిన్న జరిగిన తమ చివరి లీగ్-దశ పోరులో ముంబై ఇండియన్స్‌ను ఓడించి రాజస్థాన్ రాయల్స్ ఎట్టకేలకు ఆ స్థానాన్ని దక్కించుకుంది. ఐపీఎల్ 2026 పాయింట్ల పట్టికలో ఆర్‌సీబీ అగ్రస్థానంలో నిలిచింది. ఈ జట్టు రేపు హిమాచల్ ప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరిగే క్వాలిఫైయర్ 1 మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు నేరుగా ఐపీఎల్ 2026 ఫైనల్‌కు చేరుకుంటుంది.

**NSD**

## PADMA AWARDS

President Droupadi Murmu today conferred Padma Awards to 66 eminent personalities for the year 2026 at the first Civil Investiture Ceremony held at Rashtrapati Bhavan. Of them two were conferred with Padma Vibhushan, six with Padma Bhushan and 58 personalities were confered with Padma Shri Noted film actor Dharmendra Singh Deol has been honoured with Padma Vibhushan posthumously for his contribution in the field of art. The actor's wife and Lok Sabha MP Hema Malini received the award. The legendary Indian violin maestro Dr. N. Rajam was also honoured with Padma Vibhushan. In the category of Padma Bhushan, Former Uttarakhand Chief Minister and Maharashtra Governor Bhagat Singh Koshyari was awarded Padma Bhushan for his services in the field of public affairs. Besides, Shatavadhani Dr R Ganesh received the award in the field of art, Industrialist Uday Suresh Kumar Kotak received the Padma Bhushan for his contribution to Trade and Industry, while Dr Kallipatti Ramasamy Palaiswamy received the award in recognition of his outstanding contribution to the field of medicine. Those emimnent personalities who have been honoured with Padma Shri include Indian women's cricket team captain Harmanpreet Kaur Bhuller for her contribution in the field of sports, Taga Ram Bheel for his contribution in the field of arts. During the ceremony, Vice President C P Radhakrishnan, Prime Minister Narendra Modi, Union Minister's Amit Shah, Gajendra Singh Shekhawat and H D Kumaraswamy among others are also present on the occasion. For the year 2026, the President has approved conferment of 131 Padma awards including five Padma Vibhushan, 13 Padma

Bhushan and 113 Padma Shri awards. The remaining Padma awardees will be conferred in the second round of the ceremony to be held later.

**<><><>**

**INTER-MINISTERIAL BRIEFING**

The Government is making all efforts to ensure smooth supply of petroleum products within the country. Addressing the Inter-Ministerial Briefing in New Delhi today on recent developments in West Asia, Joint Secretary in the Ministry of Petroleum and Natural Gas, Sujata Sharma said the refinery production of LPG in the country has been increased to 50 thousand tonnes per day. The Joint Secretary said that over eight lakh PNG connections have been gasified since March, adding that infrastructure has been created for two lakh eighty seven thousand connections. Additional Secretary of the Department of Fertilizers, Aparna Sharma said that the overall stock position of fertilizers in the country remains comfortable.

**JAIPUR-MARCO RUBIO:**

U.S. Secretary of State Marco Rubio arrived in Jaipur today along with his wife, Jeanette D. Rubio. From Sanganer Airport, the couple proceeded directly to Amer Fort for a visit. They were accorded a traditional Rajasthani welcome at Jaleb Chowk inside the fort. Folk artists performed Ghoomar, Kalbelia, and Kachhi Ghodi dances in their honour. During the visit, officials briefed them about the Sheesh Mahal, Ganesh Pol, Diwan-e-Aam, Diwan-e-Khas, Sukh Niwas, and Maota Lake. The U.S. Secretary of State spent around half an hour at Amer Fort. He is scheduled to stay in Jaipur tonight and return to Delhi tomorrow morning.

**NADDA – EBOLA:**

Union Health Minister J P Nadda today reviewed the preparedness and surveillance measures for prevention of Ebola Virus Disease in New Delhi. During the meeting with senior officials of the Ministry, Mr. Nadda directed that Ebola screening arrangements be put in place at all points of entry including airports, seaports, and land border crossings. He also asked officials to remain fully vigilant and robust. The Minister also instructed the Indian Council of Medical Research and the National Centre for Disease Control to keep all necessary arrangements for tracking, testing, and surveillance in a constant state of readiness. The World Health Organization (WHO) has declared the Ebola outbreak a Public Health Emergency of International Concern. Union Health Ministry has clarified that no case of Ebola has been reported in the country so

far. However, all preparedness measures are being strengthened as a precautionary step. On the directions of Mr Nadda, the Health Secretary also chaired a joint review meeting with officials from various Ministries and concerned agencies.

**MINES- REVIEW:**

Secretary, Ministry of Mines Piyush Goyal today reviewed the progress of mineral block auctions and operationalisation across the country during the monthly review meeting with senior officials and Category-A mineral bearing States. The meeting focused on accelerating reforms in the mining sector, enhancing domestic mineral production, and ensuring timely operationalisation of auctioned mineral blocks. Ministry of Mines said that during the meeting, it was highlighted that since the introduction of the auction regime in 2015, a total of 108 mineral blocks were successfully auctioned during the period from financial years 2015-16 to 2020-21.

The Supreme Court has issued notice to the Union Government on a PIL seeking stricter prohibition of child labour in entertainment and hospitality-linked establishments. A bench comprising Chief Justice Surya Kant and Justice Joymalya Bagchi and Justice Vipul M Pancholi took note of the submissions made by child rights collective 'Just Rights for Children Alliance.'

**AYUSH-ICMR CONNECT:**

The Indian Council of Medical Research (ICMR) today organized Medical Innovations Patent Mitra: Innovators-to-Industry Connect in New Delhi. The event marked the establishment of one of the country's first structured platforms dedicated to biomedical innovation showcasing and technology transfer under the ICMR Medical Innovation Patent Mitra initiative. Union Minister for AYUSH, Prataprao Ganpatrao Jadhav inaugurated the event. Speaking on the occasion, Mr Jadhav said that the initiative marks a decisive step in connecting Indian science with industry, ensuring that innovations developed in our laboratories translate into technologies that strengthen public health and advance Viksit Bharat. The Minister said, India is moving from being a consumer of health technologies to becoming a global source of affordable and innovative healthcare solutions, powered by institutions like ICMR and strong industry partnerships.